ఆమెపేరు అలివేణి. ఆమె పునహాయందలి సుప్రసిద్ధగాయకురాలు. వేశ్యాలలామ. ఐనను నామెవామభాగమం దాసీనయైయున్న నారీమణిసౌందర్యము వర్ణనాతీతమై యున్నది. ఆమె సర్వాంగములపరిమితరూపలావణ్యసముత్తేజితములై యుండెను. ఆవిశాలలోచనములలో నమృతము గురియుండెను. నవపల్లవసదృశం బగు కెమ్మోవియందలి విమలమందహాసలీలల నొకమారు తిలకించినంతమాత్రమునసే మనోముద్రితములై పోవుచుండెను. రాజామెనుఁదదేకదృష్టితో వీక్షించుచుండెను. ఇంకను నావిస్ఫుటమందహాసలీలలే —ఇంకను నాక్రీగంటిచూపులే—రాజిక మఱల్చుకొనఁజాలకపోయెను. ప్రేమబీజము లిర్వురిమనస్సులను బలముగ నాటుకొనిపోయినవి. అదియందలిప్రేక్షకులలో నొక్కరైనను గనుపెట్టజాలకపోయిరి. సుందరకాంతిమంతంబును, గానలహరీసమంచితంబును నగు నారాజబహిర్మందిరంబు నెవ్వరు విడిచి పోజాలకుండిరి. ధూమపానాసక్తులు గానమును వీడజాలక ధూమపానము జేయుటకైనను బయటకు బోజాలరైరి. గాయకురాలు పాటను విరమించెను. రాజు లేచి నిలువబడెను. అందఱును దమ రమ్యహర్మ్యములకుం బోయిరి. రాజు తనకార్యనిర్వాహకునితో "వారిని రేపుదయంబున నేడుగంటలకు రాజసౌధమునకు బశ్చిమంబుననున్న చలువరాతిమహాలునకు రావలసినదని చెప్పు"మని యాజ్ఞాపించి దేవేరిసౌధమునకు జనెను.

ఆమెయెవ్వరు? ఆమెయేవలపులరాణి! కథానాయిక-అలివేణితనయ.

౨

మరునాఁ డుదయంబుననే యలివేణి తన కొమరితకు శుభ్రసుందరదుకూలముల గట్టనిచ్చి, అత్తరుపన్నీరుమొదలగుసుగంధద్రవ్యంబులలందుకొని, నిర్దేశితమహాలునకు జనెను. అచ్చట రాజొకమణిమ

కాజాలకపోయెను. వెంటనే యాతడు మరియొకతన్ను గట్టిగతన్నెను. తలుపులోపలిగడియలు విరిగిపోయి తలుపునిమేషమాత్రమున దెరచుకొనెను. గృహమంతయుచీకటి-గారీశంకరునికి దత్తరపాటుద్భవించెను. "అత్తయ్యా" అని బిగ్గరగ నరచెను. జవాబులేదు. దొడ్డితలుపులు తెరచబడియున్నది. గడి బయటకువేయబడియుండెను. అక్కడనున్నగవాక్షము తెరచెను. ఇల్లంతయు మనుష్యసంచారహీనసూచికాపరిశుద్ధమై పోయియుండెను. అంతయు రజమునిండియుండెను. వెంటనే యాతడు యినుపపెట్టెను దెరచెను. కాని దానియందు దేవ్యార్థమైనవస్తువులు తస్కరింపబడలేదు. గారీశంకరుడు నిర్విణ్ణుడైపోయెను. అతనికీసంఘటనాద్యంతములు బోధపడకుండెను. అతడిట్లని చాలతడవు తలపోసెను.

"హంతకులు మాయత్తను దొంగిలించుకపోయిరిగాని మరేమియు గాదు. దొంగలైనచో గృహములోనున్న భాండములు, యినుపపెట్టెలోనుండు ఆభరణములు తస్కరించుకపోవలసినది. వారట్లు చేయలేదుగాన హంతకులు ప్రత్యేకముగా మాయత్తను దీసికొనిపోవుటకు వచ్చిరిగాని తస్కరులుగారు. ఆహా! హంతకులెంతటిసాహసులు-వీరులు ఎంతటిక్రూరులుగాకున్న సకలసౌభాగ్యలక్షణసమన్వితమగు నిబ్బరత సామ్రాజ్యమునందు ఆంగ్లపరిపాలనమున బొంబాయివంటి మహానగరములోనొక యసహాయయువతినిదస్కరించుటయా! హంతకులుమాయత్త నెట్టికడగండ్లపెట్టుచుందురోకదా! హాతవిధీ! ప్రపంచికసౌఖ్యంబులనుభవించుటకుపతిసేవారతులైనస్త్రీలనపరాధపరిశోధకులదారలుగా సృజింపబోకుము." ఐననిప్పుడాలోచనమునకు తరుణముకాదని తలంచి యాతడు దిగ్గున లేచి దొడ్డితలుపును లేవదీసివైచి బయటకు వెళ్లెను. అచ్చట గోడమీదనొకచో సీసపుపెంకులునలిగి దానిపైనొక పట్టాపరుపబడియుండెను. వెంటనేయాతడాయింటిచుట్టునుదిరుగనారంభించెను. కాని యేమియు నిదర్శనము లభించలేదు. ఆకస్మికముగ

గ్రిందబడద్రోచెను. వెంటనే యాతనిగుండెలపై నెక్కి యాతని ముఖంబుమీదను నొడలంతయు గట్టిగ జావమోదెను రహీం క్రింద బడి కాళ్ళు కిలకిల కొట్టుకొనెను. వెంటనే యాతని నాయుద్యానము లో విసరి పారవైచెను. శీఘ్రముగ గౌరీశంకరుని కట్లువిప్పి యాతనికి మిఠాయి యిచ్చి దాహంబునకు జలంబు నిచ్చెను. గౌరీశంకరుడు విస్మయచేతస్కుడయ్యెను.

గౌరీ—మామా! ఎట్లు వచ్చితిరి ?

రమా—ఈప్రాకారముదాటి యీతోటగుండ వచ్చితిని. ఇంక నేమైన గావలయునా ?

గౌరీ—ఇంకేమియు నక్కఱలేదు.

రమా—ఎట్లు యిక్కడ బడియుంటివి ?

గౌరీ—నేను రాత్రి మెనిమిదిగంటలకు సుమా రిక్కడ బడి యుంటిని. అత్తను ఎవరో యెత్తుకపోయి యారమేశ మచనను తనకు చెప్పుటకు నే నిక్కడకు రా నన్నుబట్టి బంధించిరి. నేను యింటికి వెళ్ళునప్పటికే యామెను బంధించి తీసుకపోయిరి. పిశాచులక్ష్మి ని జావగొట్టి పెట్టెలో నుండి తీసుకపోయిరి.

అంత వారిద్దరు కొంతసేపువిషాదచేతస్కులైరి. అంతగౌరీశంకరుడును రమాకాంతుడును గలసి యాస్త్రీమూర్తి వంకకు లోనికుజనిరి.

రమా—గౌరీ! ఈ స్త్రీమూర్తిని యెఱుగుదువా ?

గౌరీ— తెలియదు.

రమా—ఈమె యలివేణియట—కళావంతులట- ఈమెవలన మనము హత్యారహస్యము లనేకములైనవి తెలిసికొనగలము. కాన యీమెను నీవుతోడ్కొని యచ్చట నేను వచ్చువరకు నీమెను భద్రముగ గాపాడుచు విశ్రాంతినొందుము. నేను బహుశా రేపు మధ్యా

అలి—ద్వారకనుండి తిరుగవచ్చిన తరువాత కతిపయమాసంబులకు నేను గోపాలరావనునతని బెండిలియాడితిని.

రమా—నీవట్లు లేచివచ్చుటకు కారణమేమి? ఆతడేమైన గోపగించుకొనెనా?—

అలి—ఆతడేమియు నన లేదు. నామోహపిశాచ మట్టుగావించినది. దానిపాశముల విదల్చుకొన జాలకపోతిని. తరువాత నేనువిడిచిన సంగతివిని యాతడు నన్నునేకభంగుల దూషించెను అనరానికఠినోక్తుల దూలనాడెను. అది వలపురాణి విని సహింపజాలక నాతనితో నతితీవ్రముగా మాట్లాడియుండును. వారలకయిష్టముదోచినదిగాబోలు. ఒకదినంబున నిశీథమున నామెయూరినుండి వెడలి యెచ్చటకో పోయినదట. అప్పటినుండి యింతదనుక నామె యెక్కడనున్నదో నే నెరుంగను.

రమా—గౌరీ! ఇదియంతయు చాల విశ్వాసార్హముగ నున్నది.

అలి—అయ్యో! ఆవిశ్వాసుని పేరుచెప్పిన నాకు భీతివొడముచున్నది. ఆనృశంసుడు—

రమా—ఆత డెవ్వరు?

అలి—ఆతడు శ్యామసుందరుడికార్యనిర్వాహకుడు. నేనున్నంతవర కాతడు చాల సత్పురుషుడు. కారణాంతరములచే నాతడట్లు మారిపోయెను.

రమా—నిన్ను బంధించునపు డాతడున్నాడా?

అలి—లేకేమి.

రమా—నీవెట్లు బంధింపబడితివో చెప్పుము.

అలి—ఒకనాటి సాయంకాలమున—అసలు గోపాలరావొక బట్టలవర్తకునివద్ద గుమాస్తాగా నుండెడివాడు. ఆతనికి యెనుబదిరూప్యముల వేతనము వచ్చుచుండెడిది. ఆతనికి బిడ్డలు లేరు తల్లియును నాతడే యాయింటనుండెడివారు. ఒకరోజున గోపాలరావు తనయజమాని బం

ఆనం—రాజరత్నం !

రాజ—(ఆశ్చర్యముతో) ఇదేమి వేషము !

ఆనం—ఇక్కడ ధరించవలసిన దిదియే ఈరోజున హంతకుల బట్టువలయును శ్రీశంకరుడు సాయంత్రి యేడుగంటలకు రక్షకభట స్థానమునకు వచ్చును. కర్తవ్యమేమో ఆతనితో జెప్పితిని. కడుజాగ్రత గా మెలగవలయు.

రాజ—సరియే లెండి.

అంత బానందయోగి లోనకువచ్చెను. ఒకఅరగంటతరువాత రి మస్త్రచతుష్టయ మతనివద్దకు వచ్చెను.

రాజా—స్వామీ ! ఈదినము మంచిదేనా ?

ఆనం—ఎందుకు ?

రాజా—నిన్నుదర్శించిన స్త్రీవధకు.

ఆనం—(ఆలోచించి) జయ్ రాంసీతారాం. అటులైనను దినముని యే రామవాక్యము. నక్షత్రయోగకరణములు సరిపోయినవి. అవశ్య కరణీయమే నా ముఖ్యాభిప్రాయము.

రాజా—మీ సాన్నిధ్యమునో జరుగవలయు.

ఆనం—హాతోస్మి ! నాయెదుటనా ! నే నట్టి కఠోరకృత్యంబు ను జూడజాల.

రాజా—ఎటులైనను మీకుతప్పదు. ఇంతకు మాకోరిక సఫల మగునా ?

ఆనం—సఫలమగునని రామవాక్యము.

అందరు జయజయధ్వనులతో వెడలిపోయిరి.

* * *

క్రమముగా సంధ్యారాగ మంకురించినది. ఆకాశమందు పశ్చి మదెసయం దరుణరాగము కుంకుమపూతవలె నొప్పారుచుండెను. ప్రచండభాస్కరుడు తన సతీమణి పశ్చిమదిశాంగనను జూచికాబోలు

